# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 08 అక్టోబర్ 2024 — 8 పేజీలు

# ఇంకా ఎన్నేళ్లు,,

## 'పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు'కోసం ఎదురుచూపులు

'పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు' నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా అని పశ్చిమ ప్రకాశం ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న ఈ ప్రాంత వాసులకు ఇదే వరప్రసాదం. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని ఈ ప్రాంతానికి కృష్ణాజలాలే శరణ్యమని ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే పాలకులు మారుతున్నా పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏ ప్రభుత్వం పనిచేయటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మరో పక్క ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ముంపు బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ అమలులో విశ్వసనీయతే కరువైంది.

- పాలకులు మారుతున్నా నిర్మాణంలోనే పనులు
- ముంపు బాధితులకు అందని ఆర్ఆర్ ప్యాకేజీ

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు నేటికీ పూర్తికాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు గత 28 సంవత్సరాల క్రితం నాటి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి 28 సంవత్సరాలు గడిచినప్పటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇస్తామని పాలకవర్గం చెప్పడమే తప్ప ఆచరణలో నేటికీ అమలుకు నోచుకోలేదు. నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై ఈ ప్రాంత ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూడటమే తప్ప ప్రాజెక్టు పూర్తికాకపోవడంతో రైతులు ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాధారం తప్ప మరోనీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణాజలాలే శరణ్యమని ఈ ప్రాంత ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప ఉమ్మడి జిల్లాల్లోని 32 మండలాలకు 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి పైగా ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందనుంది. ఇంతటి కీలకమైన ప్రాజెక్టు నిర్మాణం పట్ల పాలకవర్గాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ వచ్చాయి. దీంతో ఈ ప్రాంతంలో వర్షాధారం తప్ప నీటి ప్రత్యామ్నాయం లేకపోవడంతో వేసిన పంటలు పండక పంటకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక

మిగతా 2 లో ...

### నేడు రౌండ్ టేబుల్ సమావేశం

పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని పశ్చిమ ప్రాంతం నుంచి వలసలను నివారించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరగనుందని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణలతో పాటు వివిధ పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు.

## యుద్ధం వద్దు..శాంతి ముద్దు

- గాజాపై ఇజ్రాయిల్ దమనకాండ ఆపాలి
- ధర్నాలో వామపక్ష పార్టీల పిలుపు

యుద్ధం వల్ల నష్టాలే తప్ప ఎటువంటి ఉపయోగం ఉండదని, శాంతి మార్గంతో ప్రపంచం ఆనందంగా వర్ధిల్లుతుందని వామపక్ష పార్టీలు హితవు పలికారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించి ఏడాది అవుతుందని గుర్తు చేశారు. అమెరికా ప్రోద్భలంతోనే ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడుతుందని తెలిపారు. ఈ దాడులలో దాదాపు 50 వేల మందికి పైగా సామాన్య ప్రజలు, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు మృతి చెందారని, గాజాపై దాడులను ఇజ్రాయిల్ వెంటనే ఆపాలని ఐక్యరాజ్యసమితి చెప్పినా పెడచెవిన పెడుతున్నారన్నారు. ఈ విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందన్నారు. నేడు మోడీ ప్రభుత్వం ఆయుధాలు, డ్రోన్లు సరఫరా చేయటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు.

2 లో

- విశాలాంధ్ర, ఒంగోలు

## అర్జీలు పునఃరావృతం కాకూడదు

### అధికారులకు కలెక్టర్ వెంకట మురళి సూచన

విశాలాంధ్ర - బాపట్ల : అర్జీలు పునఃరావృతం కాకుండా చూడాలని, అలా వచ్చిన సమస్యపైనే మళ్లీ వస్తుంటే అధికారులు బాధ్యతగా పనిచేయనట్లేనని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. గడువు తీరిన అర్జీలు అపరిష్కృతంగా ఉండరాదని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

### ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు బాలాజీ, సత్యనారాయణ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : అధిక వర్షాల కారణంగా మగ్గాల గుంతల్లో నీరు చేరి ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా మగ్గాల గుంతల్లోకి వర్షపు నీరు చేరి ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు మంగళగిరి తరహాలో ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులను అందించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భట్టిప్రోలు మండల తహసీల్దార్‌కు చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందించారు. బాలాజీ సత్యనారాయణలు మాట్లాడుతూ అధిక వర్షాలకు మగ్గాల గుంటలో నీరు ప్రవేశించడంతో కార్మికులు 20 రోజులకు పైగా పనులు లేక రోజు గడవక అనేక కష్టాలను ఎదురుకోవడంతోపాటు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లాను ముంపు జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, కొడాలి రామకోటేశ్వరరావు, దీపాల సాంబశివరావు, జె.నాగభూషణం, కె.చలపతిరావు,ఆకురాతి శ్రీనివాసరావు,లక్ష్మీ కాంతారావు, రామ సుబ్బారావు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలలో రైతు కూలీ ఉద్యమాలు

# మరింత బలోపేతం

**సంయుక్త కిసాన్ మోర్చా సమావేశాలలో నాయకులు**

విశాలాంధ్ర-ఒంగోలు : దక్షిణాది రాష్ట్రాల్లో రైతు, కూలీ ఉద్యమాలను ఎలా బలోపేతం చేయాలని అంశంపై చర్చించ డానికి బెంగుళూరులో గాంధీభవన్లో అక్టోబర్ 7, 8 తేదీల్లో సంయుక్తం కిసాన్ మోర్చా నాయకత్వ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపులు అన్నింటిని రాష్ట్రంలో రైతులకు భాగస్వాములు చేసి అమలు చేశామని వివరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ఉద్యమం కావడానికి కొన్ని సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత రైతులని ప్రధానంగా ఉద్యమంలో భాగస్వాములు చేయాలని,దానికోసం నాయకత్వం గ్రామాల్లో కేంద్రీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షులు వి మాధవరావు, ఏ కేస్ జాతీయ నాయకులు రావుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా నియమించిన సందర్భంగా సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలోని మీటింగ్ హాలులోచైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం మరియు పలు అంశాలపై చర్చించినారు.

## రూ.20వేల ఆర్థిక సాయం అందించిన 'దద్దాల'

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగుళ్లూరు పంచాయతీకి చెందిన వైసీపీ కార్యకర్త ముళ్ళ నరహరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈవిషయం తెలుసుకొని సోమవారం ఇంటికివెళ్లి పరామర్శించి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి రూ. 20000/-వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా కల్పించిన ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,పల్నాటి హరి, ఆవుల నారాయణ రెడ్డి,ఆవుల తిరుపతి రెడ్డి, శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, వాకమళ్ళ రాజశేఖర్, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ సైకం స్వర్ణ, ఏడుకొండలు రెడ్డి, ముళ్ళ మహేష్, ముసాన్ చెన్నారెడ్డి, మురళి, కెరటాలు, దాదిపోయిన మురళి,సిరివెళ్ల సురేంద్రబాబు, మీసాల వెంకటరెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువు మండలాల ప్రతిపాదనలను పంపించాలి

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఈ నెల 10వ తేదీ నాటికి జిల్లాలోని కరువు మండలాల ప్రతిపాదనలను పంపించాల్సివుందని, అందుకనుగుణంగా జిల్లాకు సంబంధించిన కరువు మండలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో రెవెన్యూ, వ్యవసాయ దాని అనుబంధ శాఖల అధికారులు, జలవనరులు, భూగర్భజల శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా సమావేశమై జిల్లాలోని కరువు మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరువు మండలాల నిర్ధారణ కొరకు ప్రభుత్వం నిర్దేశించిన 6 ఇండికేటర్స్ ప్రకారం కరువు మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు, ఎంత తక్కువ వర్షపాతం నమోదైన వివరాలు, వ్యవసాయపరంగా గతంలో ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు ఇప్పుడు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని విషయాన్ని, జిల్లాలో నీటిపారుదల శాఖ ద్వారా ఎంత విస్తీర్ణం భూమికి నీటిని అందిస్తున్నారనే విషయాల ఆధారంగా కరువు మండలాల ప్రతిపాదనలు సమర్పించాల్సి వుందని, అందు కనుగుణంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరువు మండలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మతి శ్రీలత, సిపిఓ వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, ఏపిఎంఐపి పిడి రమణ, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, వ్యవ సాయ, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పల్నాటి రాములమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగుళ్లూరు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు పల్నాటి బాలకోటయ్య తల్లి పల్నాటి రాములమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్,ఈ క్రమంలో ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డి పల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్, గ్రామ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు రూ.10వేల ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కే ఎన్ పురం ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి రూ. 10వేలు సోమవారం మొగల్లూరు కి చెందిన టీడీపీ నాయకుడు షేక్ మౌలాషా మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటిరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి కి అందజేశారు ఈ క్రమంలో వారికి టిడిపి మండల నాయకులు ధన్యవాదములు తెలిపారు.

# యుద్ధం వద్దు...శాంతి ముద్దు

- గాజాపై ఇజ్రాయిల్ దమనకాండ ఆపాలి
- ధర్నాలో వామపక్ష పార్టీల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : యుద్ధం వల్ల నష్టాలే తప్పు ఎటువంటి ఉపయోగం ఉండదని, శాంతి మార్గంతో ప్రపంచం ఆనందంగా వర్థిల్లుతుందని వామపక్ష పార్టీలు హితవు పలికారు. వామపక్ష పార్టీల పిలుపుమేరకు దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఒంగో లులోని కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించి ఏడాది అవుతుందని గుర్తు చేశారు. యుద్ధం అనేక అనర్థాలకు దారితీస్తుందని పలువురు మేధావులు చెప్తున్నా పట్టించుకునే నాధుడే కరు వయ్యారన్నారు. ఈపాటికే యుద్ధంలో నివాస ప్రాంతాలు, విద్యాలయాలు, ధ్వంసం అయ్యాయి అని అన్నారు. సామ్రాజ్యవాద కాంక్షతో అమెరికా ప్రేరిత యుద్ధం నేడు ఇజ్రాయిల్ పాల్పడుతుందన్నారు. పశ్చిమాసియా దేశాల ప్రజలు నేడు భయానికా పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయిల్ తమ యుద్ధాన్ని ఆపాలన్నారు. భారతదేశ ప్రజలు పాలస్తీనాకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం తన ద్వంద వైఖరిని విడనాడి పాలిస్తినా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, డీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కే.వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం.విజయ, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి ప్రకాశరావు, శ్రీరామ్ శ్రీను, సిపిఎం రాష్ట్ర నాయకులు జాల అంజయ్య, జిల్లా నాయకులు జివి కొండారెడ్డి, ఎస్.కె మాబు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు..చూడాలి..

(మొదటిపేజీ తరువాయి)

రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజల ఆర్థిక ఇబ్బందులు చెప్పలేనివి. వెలుగొండ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన 11 గ్రామాల బాధితులు తమకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు ఏమాత్రం కనికరించలేదు. ముంపు గ్రామాలైన గొట్టిపడియ, అక్కచెరువు, సుంకేసుల, కలనూతల, చింతలముడిపి, నాగులవరం, గుండంచర్ల, కటంరాజు తాండ, మాగుటూరు పంచాయితీలోని లక్ష్మీపురం, సాయిరాంనగర్, కృష్ణానగర్, కాకర్ల పంచాయితీ పరిధిలో రామలింగాపురం, సాయిరాంనగర్లో ఉన్నాయి.

ముంపు గ్రామాలలో 2005-06 విజిట్ నోటిఫికేషన్ ప్రకారం 4617 మంది నిర్వాసితులు ఉన్నట్లుగా ప్రభుత్వం గుర్తించింది. అయితే నాడు ఆర్ఆర్ ప్యాకేజీ క్రింద వారికి నిధులు మంజూరు చేయలేదు. అప్పటి నుంచి నేటి వరకు కూడా నిర్వాసితుల గురించి పాలకవర్గం పట్టించుకోలేదు. 2024కు వచ్చే సరికి నిర్వాసితుల సంఖ్య మూడు రెట్లు పెరిగినట్లుగా గణాంకాలు తెలియచేస్తున్నాయి. 2005లో 18 సంవత్సరాలు దాటిన వారిని లెక్కించగా 4617 మంది ఉండగా నేటికి మూడు రెట్లు పెరిగింది. 2015వ సంవత్సరంలో నిర్వాసితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 12.5లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇది ఏమాత్రం సరిపోదని, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు సమానంగా తమకు కూడా ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## సెంచరీకి చేరువలో
# టమాటా ధర

**విశాలాంధ్ర-కొమరోలు :** మార్కెట్‌లో టమాటా ధరలకు రెక్కలొచ్చాయి. నెల కిందట వరకు కిలో రూ.30 నుంచి 40 ఉన్న టమాటా ధర ఇప్పుడు ఏకంగా రూ.100 కు దగ్గరలో ఉంది. ప్రస్తుతం రైతు బజార్లు, హోల్ సేల్ లో కిలో రూ. 70 నుంచి 80 ఉండగా రిటైల్ మార్కెట్ లో దాదాపు రూ.100 పలుకుతుంది. కాగా డిమాండ్ కు సరిపడా టమాటా మార్కెట్లో లేకపోవడం వల్లే ధర పెరుగుదలకు కారణమని పలువురు వ్యాపారులు చెబుతున్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

**విశాలాంధ్ర-సింగరాయకొండ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగాలని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల సమస్యల పరిష్కారానికై అర్జీల సేకరణ ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం మండల పరిషత్ వేదికగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సోమవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజా సమస్యలపై అర్జీదారులు వెల్లువెత్తారు. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య, ఒకరిది కరెంట్ సమస్యయితే మరొకరిది డ్రైనేజీ,రోడ్డు సమస్య,మరొకరిది పొలము సమస్యయితే ఇంకొక్కరిది ఇళ్లప్లాట్లు, రేషకార్డులు, పెన్షన్ సమస్యలు ఇలా మండలం నుండి రకరకాల సమస్యలతో అర్జీల రూపంలో ప్రజలు గోడు వెళ్ళగక్కారు. ఈనేపథ్యంలో మండలం నుంచి 88 అర్జీలు వచ్చాయని మంత్రి స్వామి తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి మా అధికారులు మీ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇకపై ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరిస్తూ మంత్రి స్వామి తనదైన మార్క్ సంతరించుకున్నారు. తదుపరి పార్టీ కార్యాలయాన్ని సందర్శించి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడిన అనంతరం రైల్వే రోడ్డు కూరగాయల మార్కెట్ వద్ద పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి అవసరాల నిమిత్తం కందుకూరు రోడ్లో కూరగాయల మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో జయమణి, తాసిల్దార్ రవి, సీఐ హజరత్తయ్య, ఎస్సై మహేంద్ర, సింగరాయకొండ మండల అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు మరియు మండల నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

**విశాలాంధ్ర-కొండపి :** వాహనదారులు ఎటువంటి లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని కొండపి ఎస్ఐ జి.ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. కొండపిలోని పలు కూడళ్లలో ఎస్సై జి ప్రేమ్ కుమార్ సోమవారం వాహన తనిఖీలు సిబ్బందితో కలిసి నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలు ఆటో తదితర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాల మీద కేసులు నమోదు చేశారు. వాహనాలకు సరైన అనుమతి పత్రాలు లేకుండా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన తగిన చర్యలు తీసు కుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సరైన పత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాల్గొన్నారు.

## వైద్యశాల అభివృద్ధికి సాయం.. అభినందనీయం

### కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతలు చేయూత నందించటం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి రూరల్ రేషన్ డీలర్లు టిడిపి నాయకులు కలిసి రూ 1 లక్ష రూపాయల విరాళం స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. విరాళాలు అందించిన వారిలో ముచ్చుమూరి చెంచురెడ్డి 15 వేల రూపాయలు ముచ్చుమూరి భాస్కర్ రెడ్డి రూ 15 వేల రూపాయలు గంగవరపు మల్లికార్జున రెడ్డి డీలర్ రూ 10 వేల రూపాయలు వీర్ల కిషోర్ బాబు రూ 10 వేల రూపాయలు బత్తుల సుబ్బయ్య డీలర్ రూ 10 వేల రూపాయలు తాళ్ల శ్రీను డీలర్ రూ 10 వేల రూపాయలు కోపత్రి ఓబుల్ రెడ్డి డీలర్ రూ 10 వేల రూపాయలు ఆనంగి రాఘవ రూ 10 వేల రూపాయలు పోలక వెంకటరామిరెడ్డి డీలర్ రూ 10 వేల రూపాయలు విరాళాల మొత్తాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించే ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి విరాళాలు అందజేయటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా దాతలను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్డీవోను కలిసిన మునిసిపల్ చైర్మన్, కమిషనర్

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి నూతన రెవిన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కేశవర్ధన్ రెడ్డిని సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్డీవోకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిపాలన విధానాలపై శిక్షణా తరగతులు

**విశాలాంధ్ర-పీసీపల్లి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి నుండి రెండు రోజులపాటు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని ఉపసర్పంచులకు ఇద్దరు వార్డు సభ్యులకు సాధారణా పరిపాలన విధివిధానాలపై శిక్షణా తరగతులు నిర్వహించటం జరుగుతుందని ఈఓఆర్డి నాగమల్లేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా సొంత వనరుల రాబడి గ్రామాలలో పారిశుధ్యం వ్యర్థాల నిర్వహణ తాగునీటి సరఫరా లేఅవుట్లు భవనాల క్రమబద్ధీకరణ వీధి దీపాలు విద్యుత్ బిల్లుల నిర్వహణ ఆర్థిక నిర్వహణ చట్టపరమైన అక్షరాస్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య శాసనాలు సామాజిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు.

## శ్రీ మహా చండీ దేవి అలంకారంలో వల్లూరమ్మ

**విశాలాంధ్ర-టంగుటూరు :** టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు శ్రీ వల్లూరమ్మ అమ్మవారు భక్తులకు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చన పూలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులకు ఎలాంటి సౌకర్యం లేకుండా ఏర్పాటులను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వాహణాధికారి బి రమేష్ తెలిపారు.

## ఘనంగా దేవి నవరాత్రి వేడుకలు

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** దసరా పండగ సందర్భంగా మండలంలోని వివిధగ్రామాల్లో దేవి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని ప్రతిరోజు రోజుకు ఒక అలంకరణతో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అమ్మనబ్రోలు చెన్నమల్లేశ్వర దేవస్థానంలో ఇఓ వెలగం శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రత్యేక అలంకరణలో పూజలు నిర్వహిస్తున్నారు ఉప్పుగుండూరులో దిన్నెమీద కనగాల రామకృష్ణ ఆధ్వర్యంలో దేవినవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. అదేవిదంగా ఉప్పుగుండూరు యూనియన్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద దేవినవరాత్రుల వేడుకల్లో భాగంగా పేర్నమిట్ట మహిళలతో ఆదివారం రాత్రి కోలాటం ప్రదర్శించారు. ఈకోలాటం బృందంలో చిన్నారి హర్షిణి ప్రతిపాటకు తడుముకోకుండా ప్రతిపాటకు లయ తప్పకుండా కోలాటం ప్రదర్శించడంతో పలువుర్ని ఆకట్టుకుంది దాంతో ఆచిన్నారికి పోటాపోటాగా డబ్బులు గుచ్చారు అనంతరం చిన్నారిని కోలాటం శిక్షణ ఇచ్చిన మేడంను శాలువతో సత్కరించారు. అదేవిదంగా చీర్వానుప్పలపాడు తదితర గ్రామాల్లో దసరా వేడుకలు నిర్వహిస్తున్నారు.

## రూ.10వేలు లంచ తీసుకున్నారు..

### 'మీకోసం'లో వినతి

**విశాలాంధ్ర-తాళ్లూరు :** జిల్లా స్థాయిలో పనిచేసే అధికారికి సైతం రెవిన్యూ శాఖలో అమ్యామ్యాలు (లంచాలు) సమర్పించుకోక తప్పనిపరిస్థితి ఏర్పడినది. లంచాలు ఇచ్చినా సరే .నెలలు గడుస్తున్నా పనులు కాక పోవటం, అధికారులు బదిలీ సైతం కావటంతో తప్పనిసరి పరిస్థితులలో ఆ అధికారి సోమవారం జరిగిన మీకోసం (గ్రీవెన్స్ సెల్) లో తహసీల్దార్ నాగలక్ష్మికి తన సమస్యను తీర్చాలని విన్నవించారు. వివరాలలోనికి వెలితే... జిల్లా పంచాయితీ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేసే గాదంశెట్టి ప్రభాకర్‌కు తాళ్లూరు మండలం సోమవరప్పాడు రెవిన్యూ పరధిలో సర్వే నంబర్ 228లో 1.50 ఎకరాలు ఉన్నది. ఈ పొలంను ఆన్ లైన్ చేయు విషయమై జనవరిలో తాళ్లూరు తహసీల్దార్ కార్యాలయంను సంప్రదించి కావలసిని దరఖాస్తును సమర్పించాడు. నెలల తరబడి తిరిగిన తర్వాత ప్రతి రోజు ఒంగోలు కార్యాలయం నుండి తాళ్లూరు రావాలంటే ఇబ్బందిగా ఉన్నందున కార్యాలయంలో పనిచేసే ఒక అధికారికి రూ.10వేలు నగదు ఇచ్చి త్వరగా పనిజరిగేలా చూడాలని, ప్రతి రోజు తాను కార్యాలయం పనులు వదిలి రావాలంటే ఇబ్బందిగా ఉన్న విషయాన్ని తెలిపారు. దీంతో అందుకు ఒప్పుకున్న సదరు అధికారి ఏడు నెలలు గడిచినా సరే పని జరగక లేదు. పైగా అధికారులు బదిలీలపై వెళ్లారు. దీంతో మరలా పని మొదటికి రావటంతో తనకు న్యాయం చేసి తన ఆన్ లైన్ పనిపూర్తి చెయ్యాలని సోమవారం తహసీల్దారు విన్నవించారు. విషయం తెలిసిన ప్రజలు అధికారులకు సైతం మరో శాఖ అధికారులతో లంచాల బాధలు తప్పటం లేదంటూ చర్చించుకుంటున్నారు.

**Before the Hon'ble Deputy Registrar of Chits: Guntur**

**Dispute No.:111 /2023**

**Between:**

**M/s Shriram Chits India Pvt.Ltd., Guntur -1 Branch, Rep by its Legal Manager/ G.P.A.Holder ..... Disputant**

**And**

**Shaik Baji & Others ..... Opponents**

**To Opp. 2 :**

**Kasavajjala Naga Muni Sivarama Deekshitulu, S/o Subbaiah,** W/as: Senior Assistant, O/o: Joint Director Of Agriculture. Director Of Agriculture, Bapatla.

**Opp.No-3: Annaladasu Subba rao, S/o: Jesuratnam (Late),** W/as: SG Teacher, M.P.P.School, Narasanayunipalem (V), Vinukonda (M) Guntur (DT). and R/o. D.No: 33-3, Sanjeeva Nagar, Chilakaluripet, Guntur (Dt),Presently Palnadu Dist.

Please take notice that the above dispute is fied against **Opponent -2&3** of you and Another for Recovery of **Rs 60794/- (Rupees Sixty Thousand Seven Hundred and Ninty Four only)** and the same is posted to **Dt: 12-11-2024** for the appearance of you Before the Hon'ble Deputy Registrar of Chits, **Guntur @ 10-30 AM.** If you fail on that day the matter will be heard and decided Ex-party basis on the material available.

**(By order of the Deputy Registrar of Chits, Guntur)**

**Lanka Vijaya Kumar,**
**Lanka Vamsi Krishna**
**Advocates for Disputant, Guntur**

## నేటి నుంచి పప్పు శనగల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

**విశాలాంధ్ర-తర్లుపాడు :** మండలంలో రబీ సీజన్ లో సాగు చేయు పప్పు శనగలు నేటి నుండి రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. జె జి,-11రకం కొరకు 08.10.24 నుండి రైతులకు రిజిస్ట్రేషన్ రైతు సేవ కేంద్రం వద్ద నమోదుచేయడం జరుగుతుందని అన్నారు.. శనగ సాగు చేయు రైతులకు ఎకరాకు 40 కేజీల చొప్పున 5 ఎకరాలకు 200 కేజీలు గరిష్ఠంగాఇవ్వడం జరుగుతుందన్నారు. క్వింటా పూర్తి ఖరీదు రూ. 9400కాగా, సబ్సిడీ రూ2350(25శాతం), రైతు చెల్లించ వలసినది రూ7050గా ప్రభుత్వం వారు నిర్ణయించడం జరిగినదన్నారు. మండలానికి 223 క్వింటాల శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. శనగ పంట వేయాలనుకున్న రైతులు ఆధార్ జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్, ఫోన్ నెంబర్‌తో రైతు సేవా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

**విశాలాంధ్ర-ఒంగోలు :** సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పివి మహేష్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మహేష్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 వేల మంది కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులు సకాలంలో వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ 2 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 22 రోజుల సమ్మె కాలం జీవితం కూడా చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సింగయ్య,సిహెచ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థి కుటుంబానికి మానవతా సంస్థ సహాయం

**విశాలాంధ్ర-దర్శి :** మానవత సంస్థ దర్శి శాఖ వారు రాజంపల్లికి చెందిన బిఎస్ నర్సింగ్ చదువుతున్న తలపాటి పురందేశ్వరి ఎస్సి విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని పొదిలి మానవత సంస్థ సెక్రటరీ బండి అశోక్, మన దర్శి సంస్థ కమిటీ మెంబెర్ నరసింహారావు టీచర్ ద్వారా విషయం తెలిసి సంస్థ చైర్మన్ దేవత వర ప్రసాద్ సూచనలతో అందు బాటులో ఉన్న సంస్థ ప్రతినిధులు వెళ్లి పురందేశ్వరికుటుంబానికి ఆత్మీయ సహకారం తెలిపి 5000 నగదు అందచేసి ఓదార్చటం జరిగింది. కార్య క్రమంలో అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, ట్రెజరర్ జి.వేణు సర్, సంస్థ ప్రతి నిధులు హెచ్ ఎం ఖాదర్ మస్తాన్, కె.జైహింద్ రెడ్డి, జె.సుశీల, అన్నవరపు వెంకటేశ్వర్లు, రాచపూడి మోషే, గర్నెపూడి ప్రేంసాగర్ పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సర్వసభ సమావేశం

**విశాలాంధ్ర-పొన్నలూరు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని మమ అనిపించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు దుమ్మా కొట్టారు ఎంపీపీ కొండా బత్తిని మాధవరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభ మైనప్పటికీ ప్రజా ప్రతినిధులు రాక కోసం ఎదురుచూపులు తప్పలేదు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

### అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు

**విశాలాంధ్ర-ఒంగోలు :** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు మరియు పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన పిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. ఔట్సోర్సింగ్ ద్వారా మెడికల్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న తనకి గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి 15 లక్షల రూపాయలు తీసుకొని జాబు ఇప్పించకపోగా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దోర్నాల మండలంకు చెందిన బాధితుడు ఫిర్యాదు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ వై. పాండురంగారావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.వి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా పరమేశ్వరి బాధ్యతలు

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** ముండ్లమూరు పంచాయతీ కార్యదర్శిగా జీవీకే పరమేశ్వరి సోమవారం నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈమె సీఎస్ పురం మండలం లోని అరివేముల పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ ముండ్లమూరుకు వచ్చారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన ఐ రాజశేఖర్ రెడ్డి అద్దంకి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు, గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పని చేస్తానని చెప్పారు. నూతన బాధ్యతలుచేపట్టిన పరమేశ్వరిని సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం ఎంపీడీవో ఆర్ జనార్దన్ కలిసి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్వేయర్‌గా ఆంజనేయులు బాధ్యతలు

**విశాలాంధ్ర-గిద్దలూరు :** మండల సర్వేయర్‌గా ఆంజనేయులు సోమవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొమరోలులో ఆంజనేయులు సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బదిలీపై ఆంజనేయులు గిద్దలూరుకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించి పరిచయం చేసుకున్నారు.

## మూడు కాంప్లెక్స్‌లను కొనసాగించాలి

### ఎపిటిఎఫ్ విన్నపం

**విశాలాంధ్ర-తాళ్లూరు :** తాళ్లూరు మండలంలో స్కూల్ కాంప్లెక్సులు మూడు కాంప్లెక్స్ లు గా కొనసాగించాలని ఏపీటీఎఫ్ తాళ్లూరు మండల శాఖ గౌరవ అధ్యక్షుడు పోలం రెడ్డి సుబ్బా రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, నారిపెద్ది శ్రీనివాస రావులు కోరారు. పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, సచివాలయాల సంఖ్య నిబంధనాల ప్రకారం రెండు మాత్రమే కొనసాగించాల్సి వస్తే మారుమూల ప్రాంతమైన బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్సును తప్పనిసరిగా ఏర్పాటు చేసే విధంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ తాళ్లూరు మండల శాఖ కోరారు.

## గ్రామాల్లో ఇంటింటి సర్వే

**విశాలాంధ్ర-తుళ్లూరు:** రాజధాని అమరావతి గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగ కల్పన లక్ష్యంగా గ్రామ సచివాలయ, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. గత నెల 30 వ తేదీన ప్రారంభమైన ఇంటింటి సర్వే కొనసాగుతోంది. 15 నుంచి 59 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారిలో ఏఏ నైపుణ్యాలు ఉన్నాయి. ఇంకా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలన్న ఆసక్తి వారిలో ఉందా.. విద్యార్హతలు ఏమిటి.. తదితర వివరాలను సేకరిస్తున్నారు. సర్వే వివరాల గురించి సోమవారం ఎంపిడివో శిల్పా కానూరి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'నైపుణ్య గణన' సర్వే మంగళగిరి, రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలంలోనూ చేపట్టడం జరిగిందని చెప్పారు. బయోమెట్రిక్ ద్వారా గానీ వివరాలు సేకరించడం జరుగుతుందని,ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో సర్వే జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలతోనే సర్వే జరుగుతుందని, అనుమానాలు అవసరం లేదన్నారు. సెప్టెంబర్ 30 న మొదలైన సర్వే నెలరోజుల వ్యవధిలో పూర్తి కావాల్సి ఉందని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో 40,700 మంది జనాభా ఉన్నారని,వారిలో విద్యార్హతలు ఉన్న వారితో పాటు లేని వారిలోనూ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేసేందుకు నైపుణ్య గణన సర్వే కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. అవసరమైన నైపుణ్యాలను పెంపొందింప జేసేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు.

## కళలకాణాచి నాటక పోటీలు ప్రారంభం

**విశాలాంధ్ర-తెనాలి :** తెనాలిలో సోమ వారం కళలకాణాచి- తెనాలి, వేదగం గోత్రి ఫౌండేషన్ -విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి చతుర్థ పద్యనాటక సాంఘిక నాటిక పోటీలు ప్రారంభమయ్యాయి. తెనాలి కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మధ్యాహ్నం కవితా గోష్ఠి నిర్వహించారు. కీ.శే. వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, కొడాలి గోపాలరావు, బెల్లంకొండ రామరాజు గార్ల శతజయంతిని పురస్కరించుకొని సదస్సు జరిగింది. సదస్సులో ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు, ప్రయోక్త డా. డి.యస్.ఎన్.మూర్తి అధ్యక్షత వహించారు. ఆత్మీయ అతిథిగా కారు మూరి సీతారామయ్య పాల్గొన్నారు. వల్లూరి వెంకట్రామయ్య చౌదరి గురించి రచయిత, నాటకరంగ విశ్లేషకులు డా.కందిమళ్ళ సాంబశివ రావు వివరించారు. కొడాలి గోపాల రావు గురించి రంగస్థల విశ్లేషకులు హైదరాబాద్ వేల్పుల బుజ్జిబాబు ఆయన జీవిత విశేషాలను, ఆయన రచనల గొప్పతనాన్ని తెలియజేశారు. కీ.శే. కన్నెగంటి నాసరయ్యను గురించి నాటకరంగ విశ్లేషకులు అంబటి మురళీకృష్ణ విస్తృతంగా తెలియజేశారు. వరిష్ఠ పాత్రికేయులు, రచయిత డా.రెంటాల జయదేవ్ బెల్లంకొండ రామరాజును గురించి వివరించారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ దుర్గాభ వాని నాట్యమండలి తెనాలి వారు శ్రీకృష్ణ రాయభారం ప్రదర్శించారు. నిర్వాహణ ఆదినారాయణ వహిం చారు. వల్లూరి వెంకట్రామయ్య చౌదరి శతజయంతి స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల పౌరాణిక నటులు ఆచంట బాలాజీ నాయుడుకు, కన్నెగంటి నాసరయ్య శతజయంతి స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల రచయిత, నటుడు, దర్శకుడు జరుగుల రామారావుకు అందజేశారు. కొడాలి గోపాలరావు శతజయంతి స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల రచయిత గుంటూరు వారి వల్లూరు శివప్రసాద్‌కు, అమరకవి బెల్లంకొండ రామరాజు స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల రచయిత జమ్ములమడుగు కృష్ణమోహన్‌కు అందజేశారు. వారిని కమిటీ సభ్యులు కళలకాణాచి-తెనాలి వ్యవస్థాపక అధ్యక్షులు సాయిమాధవ్ బుజ్జా, అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్ సన్మానించి వారిని గురించి వివరించారు.

# ఏపీడీసీఎల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కరవు

## - ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రజల వినతి

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రమాద భరితంగా ఉన్నాయి.పాఠశాలలు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఉండటంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగించే రహదారుల్లోనే నేలకు తక్కువ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసిన వైర్లు కిందకి ఉండటం, చుట్టూ ఫెన్సింగ్ లేక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో నని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేసే సమయంలో మంటలు చెలరేగిన సంఘటనలు, మతిస్థిమితం లేని యువ కులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కొట్టుకోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని పట్టణ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఓపెన్ థియేటర్ ఎదురు రోడ్డులో అరవపల్లి రోడ్‌లోని కోత మిషన్ వద్ద,19వ వార్డు మార్కెట్ యార్డు బజార్ చివర,25వ వార్డులోని మసీదు సమీపంలో రామకోటి పేట రామాలయం సమీపంలో,చంద్రమౌళి పార్క్ వెనుక రోడ్డులో,పోస్ట్ ఆఫీస్ రోడ్లో పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఒక్కటి కూడా ఫెన్సింగ్ లేదు.ట్రాన్స్‌ఫార్మర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.విద్యుత్ శాఖ అధికా రులు దృష్టి సారించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధికారులను కోరుతున్నా రు.విద్యుత్ శాఖకు ప్రజలు ఎప్పటికప్పుడు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరిస్తున్నప్పటికిని అందిత అధికారులు,ప్రజా పాలకులు పట్టీ పట్టనట్టు వ్యవహరించడంతో ఫార్ములా పరిస్థితి అఘమ్య గోచరంగా తయారవుతుందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోగులకు పండ్లు,రొట్టెల పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ మాతృమూర్తి సుబ్బాయమ్మ జ్ఞాపకార్థం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆనంత రం వైద్యశాలకు థర్మామీటర్లను అందించారు. వైద్యులు, సిబ్బంది సేవలను కృష్ణమోహన్ కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, హెడ్ నర్సు రత్న కుమారి, రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖరావు, నాగభైరు శ్రీనివాసరావు, కాసా అశోక్‌కుమార్, దూళిపాళ్ళ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## ప్రేమోన్మాది ఘాతుకం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రంలో బాలికలపై జరుగు తున్న దాడులను ప్రసారమాధ్య మాల ద్వారా రోజు చూస్తూనే ఉన్నాం. ఎప్పటికప్పుడు నేరస్తులను అదుపులోకి తీసుకుని శిక్షలు వేస్తున్నప్పటికీ వీరి ఆగడాలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి.మండల పరిధిలోని కనగాల గ్రామానికి చెందిన బాలిక గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతుంది ఇదే మండలానికి చెందిన రాజోలు గ్రామ వాస్తవ్యుడు కుంచల భార్గవ్ రెడ్డి ప్రేమిస్తున్నానంటూ వేధించ సాగాడు.అతని ఆగడాలు తట్టుకోలేక తండ్రి షేక్ మస్తాన్‌వలి బాలికను చదువు మాన్పించి ఇంటిదగ్గర పెట్టుకొని పెళ్లి సంబంధాలు చూడసాగాడు.ఈ క్రమంలో విషయం తెలుసుకున్న భార్గవ రెడ్డి అతని స్నేహితుడు విజయ భాస్కర్ రెడ్డితో కలిసి ఆదివారం రాత్రి కత్తులు తదితర మారణాయుధాలతో మస్తాన్ వలి ఇంటిపై దాడికి పాల్పడ్డాడు.ఈ క్రమంలో మస్తాన్ వలి వంటిపై తీవ్ర గాయాలు అయ్యాయి.విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రుని వైద్యం నిమిత్తం రేపల్లె వైద్యశాలకు తరలించా రు.మస్తాన్‌వలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.అనిల్‌కుమార్ తెలిపారు.

## తాగునీటి చెరువు పక్కన చికెన్ షాపు

### స్థానికులు ఆందోళన

విశాలాంధ్ర - యద్దనపూడి : మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలో తాగునీటి చెరువు పక్కనే గత మూడు,నాలుగు సంవత్స రాలుగా చికెన్ షాపు ఏర్పాటు చేసి నడుపు తుండటంతో దాని వ్యర్థాలు కోడి ఈకలు, చెడిపోయిన మాంసపు ముక్కలు పక్కన పడేస్తూ ఉండడంతో చెరువు నీటిలో కలుస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చికెన్ షాప్‌కు వెనుక వైపు తాగునీటి చెరువు, ముందువైపు ఉన్నత పాఠశాల ఉండటంతో,శు భ్రత లేకపోవడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుందని,వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,ప్రస్తుతం వైరల్ ఫీవర్లు వెంటాడుతున్న నేపథ్యంలో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు భయభ్రాంతులను వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల గ్రామంలో కుక్కలు బెడద ఎక్కువగా ఉండటంతో ఆ వ్యర్థాలను కుక్కలు చెరువుగట్టుపై కి తీసుకు వెళ్లి పడవేస్తు న్నాయని,ఆ వ్యర్థాలు నీటిలో కలవటం జరుగుతుందన్నారు.

అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు.సంబంధిత అధికారులు కలుగజేసుకొని తాగునీటి చెరువు పక్కన చికెన్ షాప్ తీయించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనల ప్రకారం కోళ్ల ఫారాలు,చికెన్ షాపులు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల దగ్గర గాని,దేవాలయాల దగ్గర గాని,త్రాగునీటి చెరువుల దగ్గర గాని ఉండకూడదని నిబంధన ఉన్నప్పటికీ అక్కడ చికెన్ షాపు ఏర్పాటు చేసి నడుపుతుండటం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

## వేమూరు ఎంపీడీవోగా శివన్నారాయణ

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.శ్రీమన్నా రాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా తుళ్లూరు మండలంలో ఎంపీడీవోగా పని చేస్తున్న శ్రీమన్నారాయణ వేమూరుకు బదిలీపై వచ్చారు.ఈ మేరకు సోమవారం కార్యాలయంలో బాధ్యత స్వీకరించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శివన్నారాయణకు కార్యాలయ సిబ్బంది బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకుని అభివృద్ధికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## నేటి నుండి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - బల్లికురవ : మంగళవారం నుండి రెండు రోజులపాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలోని ఉపసర్పంచులకు ఇద్దరు వార్డు సభ్యులకు (ఒక మహిళ) సాధారణ పరిపాలన విధివిధానాలపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమకుమారి ఓ ప్రకటనలో తెలిపారు.శిక్షణ తరగతులలో భాగంగా సొంత వనరుల రాబడి,గ్రామాలలో పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపసర్పంచ్ ఇద్దరు వార్డు మెంబర్లు (ఒక మహిళ వార్డు మెంబర్) తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరుకావాలన్నారు.

## మర్రిపూడి డిప్యూటీ తహసీల్దార్‌గా నాగరాజు

విశాలాంధ్ర-మరిపూడి : మరిపూడి మండలం డిప్యూటీ తహసీల్దారుగా నాగరాజు సోమవారం మండల కార్యాల యంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా నాగరాజు మాట్లాడారు. రైతులు మండల ప్రజలకు విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండి సకాలంలో వారి సర్టిఫికెట్లకు సంబంధించి పొలం పాస్ పుస్తకాలు ఎటువంటి రెవిన్యూ సంబంధ విషయాలు అయినా సకాలంలో పూర్తి చేస్తానని తెలిపారు.

## ఆవులను యజమానులు కట్టడి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

విశాలాంధ్ర - రేపల్లె :పట్టణంలో వాహనదారులకు,చిరువ్యాపారులకు,స్కూల్స్,కా లేజీ,బస్సులకు,ప్రధాన వీధులలో వాహన రాకపోకలకు రోడ్లపై అవరోధము కలిగిస్తున్న ఆవులను కట్టడి చేయాలని రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు హెచ్చరికలు జారీ చేశారు.సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ ఈ ఆవుల సమస్య వేదిస్తోందని సరిగ్గా రోడ్డు మధ్యలో తిష్టవేసి వచ్చేపోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారాయని,గంటల తరబడి రోడ్లపై ఇవి నిలబడడం,పడుకోవడం వలన వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తుందని కమిషనర్ తెలి పారు.కావున ఆవుల యజ మానులు తక్షణమే స్పందించి ఆవులను తీసు కుని వెళ్లి ఇంటి వద్దనే కట్టేసుకుని వాటి సంరక్షణ బాధ్యతలు యజమానులు చూసు కోవాలని,లేదంటే ఆవులను పోలీసుల సమక్షంలో గోశాలలకు తరలింపు చేసే కార్య క్రమం చేపడతామని గోశాలకు తరలించిన ఆవులను తిరిగి ఇవ్వమన్నా ఎవరని ముందు జాగ్రత్త చర్యగా విన్నవించడం జరుగుతుందని కమిషనర్ యజమానులకు విజ్ఞప్తి చేశారు.

## సముద్ర తీరంలో స్నానాలపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని వాడరేవు సముద్ర తీరానికి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎంవి శివకుమార్,పోలీసులు సముద్ర స్నానాలపై పర్యాటకులకు అవగాహన కల్పించారు.లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదన్నారు.నిర్దేశిత ప్రదేశాలలోనే స్నానాలు చేయాలని కోరారు.సముద్ర తీరంలో మద్యం సేవించి సంచరిస్తే డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. వాడరేవుకు వస్తున్న వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసు,మెరైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన నిత్యావసరాల

## ధరలు తగ్గించాలి

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గోపి

విశాలాంధ్ర - వేమూరు : పండుగల వేళ నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల పేద,మధ్యతరగతి కుటుంబాల్లో ఆందోళనకు గురి చేస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ పప్పు, వంట నూనెల ధరలు 22 శాతం పెరిగాయని,ఉల్లి,టమోటా సెంచరీకి చేరువలో ఉండగా,ఇక పప్పు,వంట నూనెల ధరలు కేజీకి రూ.40ల వరకు పెరిగిందని దానికి తోడు కూరగాయ ధరలు కూడా ఆకాశాన్ని అంటడంతో సామాన్యుడు ఏమి కొనేటట్లు లేదు,ఏమి తినేటట్లు లేదని గోపి ఆందోళన వ్యక్తం చేశారు.తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు.ఎన్డీయే పాలనలో సామాన్య, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దుర్భరంగా తయారైందని విమర్శించారు.ప్రస్తుత పరిస్థితులను చక్కబెట్టి నిత్యావసర సరుకుల ధరలను మదుపు చేయాల్సినటువంటి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు.ధరల నియంత్రణ కోసం తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమా వేశం ఏర్పాటు చేయాలని,పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని,బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చూస్తున్నామని లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని గోపి హెచ్చరించారు. తక్షణం ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

## బదిలీల సందడి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సచివాలయం ఉద్యోగుల బదిలీలకు పచ్చజండా ఊపడంతో చీరాల మండలం ఎంపీడీఓ కార్యాలయంలో సందడి నెలకొన్నది. వివరాల ప్రకారం మండలంలో పంచాయితీ సెక్రెటరీ గ్రేడ్ ఎ ఒక్కరు రిలీవ్ అవగా ఒకరు జాయిన్ అయ్యారని,సర్వే సహాయకులు ముగ్గురు రిలీవ్ ,డిజిటల్ సహాయకులు ముగ్గురు రిలీవ్ అయ్యారని,సంక్షేమ విద్యా సహాయకులు పది మంది రిలీవ్ అవగా ఎనిమిదిమంది జాయిన్ అయ్యారు అని తెలిపారు.

# మాలకొండయ్యకు ప్రజాదరణ

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు జనంలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు, బురద చల్లారని టీడీపి సీనియర్ నాయకులు గుమ్మడి ఏసు రత్నం అన్నారు.అనాడు కొండయ్య తీసుకున్న నిర్ణయాలే నేడు సముద్ర తీరంలో ఒకరి ప్రాణాలు కాపాడేందుకు దోహదం చేశాయని టీడీపి నేతలు అంటున్నారు.ఎన్నడూ లేని విధంగా చీరాలలో త్రిముఖ పోరులో సీనియర్ నేతలను సైతం కాదని చీరాల నియోజకవర్గ ప్రజలు మద్దులూరి మాల కొండయ్యకు పట్టం కట్టారంటేనే చీరాల ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకం అర్థమౌతుందన్నారు. 2004సార్వత్రిక ఎన్నికల్లో వైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్య ఎమ్మెల్యేగా గెలవగా 2009,2014 ఎన్నికలలో కాపు సామాజిక వర్గానికి చెందిన ఆమంచి కృష్ణ మోహన్ విజయ ఢంకా మోగించారు.2019 ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు కరణం బలరామ కృష్ణమూర్తి గెలుపొందారు. 2024 ఎన్నికలలో టీడీపి అభ్యర్థిగా మాలకొండయ్య గెలుపుతో మళ్ళీ చీరాలలో బీసీలకు ప్రాతినిధ్యం నియోజకవర్గంలో ఉన్న తీరప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కృషి చేస్తుంటే కొందరు ఆయనపై దుష్ప్రచారం చేశారు. యువకులను చూసి చలించిన ఎమ్మెల్యే,రిసార్ట్ అధినేతలు తీరానికి వచ్చే విహార యాత్రికుల ప్రాణాలు కాపాడేందుకు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించగా దీనిపై కొందరు ప్రతిపక్ష నేతలు తప్పుడు ప్రచారాలు చేశారని ఇప్పుడు ఎమ్మెల్యే తీసుకున్న చర్యలే సత్ఫలితాలను ఇస్తున్నాయని పలువురు చెబుతున్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడమే మాలకొండయ్య లక్ష్యమని టీడీపి సీనియర్ నాయకులు గుమ్మడి ఏసు రత్నం అన్నారు.

## రెడ్‌క్రాస్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - కర్లపాలెం : రెడ్ క్రాస్ ఆశయ సాధనకు అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామని తహసీల్దార్ కెవిబిటి సుందరమ్మ అన్నారు.తాసిల్దార్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సుందరమ్మని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనిట్ సభ్యులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి రెడ్ క్రాస్ వారి కార్యక్రమాలను వివరించారు.తహసీల్దార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేద్దాం అన్నారు.ఈ కార్యక్ర మంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు,కర్లపాలెం రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఎం.పరమానంద కుమార్,వి. వెంకట్‌నాథ్,యశ్వంతి తదితరులు పాల్గొన్నారు. .

## రైతుబజార్ ప్రారంభించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కి బాపట్ల మార్కెట్‌లో నిర్మించిన రైతుబజార్ సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు.జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతు బజార్ అందుబాటులోకి వస్తే తద్వారా చిన్న,సన్నకారు రైతులు నేరుగా రైతు బజార్లో రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునే సౌకర్యం ఉంటుందన్నారు.తద్వారా రైతులకు మేలు కలుగుతుందని రైతులు రైతుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత రత్న డాక్టర్ గుదే రాజారావు,దళిత ఐక్యవేదిక కన్వీనర్ తురుమెళ్ళ అమేశ్వరరావు పాల్గొన్నారు.

## తొలగించిన భూముల వివరాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల : నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలు పక్కాగా ఇవ్వాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆదేశించారు.అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ఆమె వీక్షణ సమావేశం సోమవారం నిర్వహించారు.జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు.నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ జరిగినవి చట్టాన్ని ఉల్లంఘించిన వాటి వివరాలు స్పష్టంగా పంపాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ తెలిపారు.ఇప్పటికే ఇచ్చిన వివరాలను పునఃపరిశీలించాలని ఆమె సూచించారు.రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాటిని అభినందించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : ఎంపీటీసీ ల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన టిడిపి యువ నాయకులు, పట్టణ రెండో ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రెడ్డి అభినందించారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్ ను శాలవ తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీల గౌరవప్రదమైన సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకొనుటలో తన వంతు సహకారం కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, పందితి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య, షేక్ కాజా రహమతుల్లా, ఆర్ ఆర్ రఫీ, దేవరపు మాల్యాద్రి, నీరుకట్టు రసూలు,బండ్ల నారాయణ, ముబీనా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా మార్పు అవాస్తవం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల జిల్లా మారుస్తారు అనేది అవాస్తవం అని, వదంతులు నమ్మవద్దని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. సోమవారం బాపట్ల టీడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిల్లా మారుస్తారు అనేది అని వస్తున్న సమాచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేశారు.బాపట్ల జిల్లా గవర్నమెంట్ గెజిట్ ద్వారా వచ్చిందని జిల్లాగా కొనసాగుతుందని ప్రకటించి,వివరణ ఇచ్చారు.దీనిపై ఎలాంటి వదంతులు నమ్మవద్దని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా బాపట్ల జిల్లా మారుస్తారు అని వస్తున్నటువంటి కల్పితాలను ఎవరు నమ్మవద్దని తెలిపారు. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.జిల్లా ఎక్కడికి వెళ్ళదు అని,జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు.గవర్నమెంట్ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలోనే మెడికల్ కాలేజీలు పనులు పూర్తి చేయడానికి నూతన పాలసీలను రూపొందించుతుందని మెడికల్ కాలేజీని కూడా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు తాతాజీ ప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సుకన్య సమృద్ధి యోజనకు ప్రోత్సాహం

విశాలాంధ్ర - వేటపాలెం : పోస్ట్ ఆఫీస్‌లలో బాలికల అభివృద్ధికి,యుక్త వయస్సులో వారి చదువులు,వివాహాల నిమిత్తం బాలిక సమృద్ధి యోజన పథకం ప్రవేశపెట్టి 7.5శాతం వడ్డీ రేటు,15సంవత్సరాల పథకంగా ప్రవేశపెట్టి అమలులో కలదని వేటపాలెం సబ్ పోస్ట్ మాస్టర్ రేష్మ అన్నారు. వేటపాలెం ప్రాంత బాలికల ఉన్నత విద్య అభివృద్ధికి,మహిళలలో పొదుపు తత్వం పెడుగుదలకు ప్రోత్సాహకంగా పట్టభద్రుల సంఘం వారు ,వేటపాలెం పోస్టల్ డిపార్ట్మెంట్ స్టాఫ్ ఈ ప్రాంత మహిళలు ఈ పథకం ప్రారంభించేందుకు 100మందికి అవగాహన కల్పించారు.వీరు నూతన అకౌంట్స్ ప్రారంభ మొత్తం రూ.250లు చొప్పున పట్టభద్రుల సంఘం వారు ప్రోత్సాహకంగా యిరవై అయిదువేల రూపాయల చెక్కును సబ్ పోస్ట్ మాస్టర్ రేష్మ,సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అందచేశారు.

రేష్మ మాట్లాడుతూ పట్టభద్రుల సంఘం,ఈ ప్రాంత బాలికలు పెద్ద అయ్యిన తరువాత వారు ఈ సేవను, తల్లితండ్రులుకు గుర్తుగావుండిపోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి,చుండూరు మురళీ కృష్ణ, హరి ప్రసాద్,పూల శ్రీను,పోస్ట్ మాన్ సజ్జా రవి కుమార్,డాక్ సేవక్ కుమారి కట్టా తేజ తదితరులు పాల్గొన్నారు.

## బేకరీలో గడువు తీరిన తిను బండారాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: కేసానపల్లి రోడ్డుకు ఎదురుగా ఉన్న సర్వీసు రోడ్డులోని ఓ బేకరీలో గడువు తీరిన తిను బండారాలను సోమవారం అధికారులు గుర్తించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ తాళ్ళూరి శౌరి బాబు ఇటీవల ఫిర్యాదు చేశారు. దాంతో ఫుడ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో ఉన్న తిను బండారాలకు గడువు తీరినట్లు చెప్పారు. వాటి తయారీ కూడా వ్యక్తిగత మరుగుదొడ్డిలో చేస్తు న్నట్లు గుర్తించారు. తగిన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. జిల్లా గౌరవాధ్యక్షులు నసీమ్ బాషా తదితరులు ఉన్నారు.

## కాశీ అన్నపూర్ణేశ్వరిగా ఈశ్వరాంబ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా సోమవారం కాశీ అన్నపూర్ణేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజలు చేసి మహా నైవేద్యం సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు పురోహితులు మణిబాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. దొండపాడు గ్రామానికి చెందిన దొండపాటి గంగయ్య వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. మంగళవారం లలితాంభికగా దర్శనం ఇవ్వనున్నట్లు భైరవానంద స్వామి తెలిపారు.

## సేవా దృక్పథం ఉద్యోగికి గుర్తింపు

### ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : సేవా ద ృక్పథముతో తమ విధులను సక్రమంగా నిర్వర్తించిన ఏ ఉద్యోగి కైనా ప్రజలపై అధికారుల నుండి మంచి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రెండు సంవత్సరాల నుండి పరిపాలనాధికారిగా మరియు 18 నెలలు ఇంచార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహించిన వి శ్రీనివాసులు పొదిలికి బదిలీ అయ్యారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులు కేటి నరసింహారావు అధ్యక్షతన శ్రీనివాసరావుకు వీడ్కోలు సభ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ లక్ష్మి హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు తప్పవని, ఎక్కడికి వెళ్ళినా విధి నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను పాటించినప్పుడు మంచి పేరు, ప్రతిష్టలు పొందుతారాన్నారు. మండలంలో ఆరోపణలకు తావు లేకుండా మంచి పరిపాలన అందించిన శ్రీనివాసరావు బదిలీ బాధాకరమైనప్పటికీ తప్పదన్నారు. ఈ సందరరేగా శ్రీనివాసరావును ఆమె శాలవ సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. సురేష్,వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాజా నాయబ్ రసూల్, పలువురు సర్పంచులు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస రావును ఘనముగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# ఘనంగా మేరీ మాత జన్మదినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ :** స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్సీఎం చర్చి నందు మేరీ మాత జన్మదినోత్సవ వేడుకలు ఆ చర్చి రెవరెండ్ ఫాదర్ ఆరం జాన్ ఆధ్వర్యంలో మేరీ మాత జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా నెల్లూరు మేత్రాసనం వికార్ జనరల్ రెవరెండ్

ఫాదర్ మనీ హాజరై సందేశం ఇస్తూ ఏసుక్రీస్తు తల్లి అయిన మేరీ మాత జన్మదినోత్సవం కతోలిక క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన పండుగగా జరుపుకుంటారన్నారు. మేరీ మాత ప్రజలకు కనిపించిన ప్రతిసారి తన చేతిలో 53 పూసల జపమాలతో కనిపిస్తుందన్నారు .అందువలనే మేరీ మాత జన్మదిన వేడుకలను జపమాల మాత పండుగగా కూడా కతోలిక క్రైస్తవులు జరుపుకుంటారన్నారు. మేరీ మాత అక్టోబర్ నెలలో జన్మించినందువలన ఈ నెల మొత్తం కూడా కతోలికులు జపమాలను జపిస్తూ మేరీ మాత ను కొనియాడుతారన్నారు.జపమాల జపించినప్పుడల్లా మేరీ మాతను పూజించినట్లే అవుతుందని ఆయన అన్నారు .కతోలికులు ప్రతిరోజు జపమాలను జపించటం వలన విజ్ఞత, వినమ్రత, రక్షణ కలిగి మన పాపములు తొలగిపోతాయని కుటుంబము లో ఎలాంటి శోధనలు లేకుండా సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం మేరీ మాత రథోత్సవ కార్యక్రమాన్ని రైల్వే స్టేషన్ రహదారిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు పీటర్ ఫిలో, అఖిల ,శిరీష ,ఉపదేశి జేమ్స్, హార్మోనిస్ట్ రవి పాటలు ఆలపించారు .సంఘ పెద్దలు కతోలిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మేరీ మాత కృపకు పాత్రులయ్యారు.

## దొనకొండ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**విశాలాంధ్ర-దొనకొండ:** అన్ని రంగాల్లో వెనుకబడిన దొనకొండ మండలం అభివృద్ధికై నిధులు కేటాయించాలంటూ సీపీఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనే యులు తెలిపారు. సీపీఎం దొన కొండ శాఖ మహాసభలు కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలంలో పరిశ్రమలు, విమానాశ్రయం అభివృద్ధి చేసి యువతకు, కార్మికులకు ఉపాధి కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నుండి మండలానికి సాగు నీరు ఇవ్వాలని, చందవరం, లక్ష్మీపురం మంచి నీటి ట్యాంక్‌లను అభి వృద్ధి పరిచి ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి అగ్రనాయకులు సీతారామ్ ఏచూరి, బుద్ధ దేవ్ భట్టాచార్యలకు సంతాప తీర్మాణాన్ని కర్నా హనుమయ్య ప్రవేశ పెట్టి ఘనంగా నివాళు లర్పించారు. నూతన శాఖ కార్యదర్శులుగా ఓబాపురానికి కుందుర్తి చిన్న నరసింహులు, వివిపురానికి కోలా కిరణ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫారంకు కంచె ఏర్పాటు చేయండి

**విశాలాంధ్ర-కురిచేడు :** స్థానిక వెంకటరమణ సినిమా హాలు దగ్గర మెయిన్ రోడ్డుకు అతి ప్రక్కనగల 11 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫారంను గతంలో విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు ఈ ట్రాన్స్ ఫారం ద్వారా సినిమా హాలు కు రైస్ మిల్లులకు విద్యుత్తును అందిస్తున్నారు. రోడ్డు ప్రక్కన ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉండడంతో సినిమా హాలు దగ్గర కావడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. అంతేకాకుండా పశువులు రాకపోకలు సాగి స్తున్నందున ప్రాణాలు అనంత గాల్లు కలిసినట్లేనని స్థానికులు చెప్పుకుంటు న్నారు ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు ఈ ట్రాన్స్‌ఫారంను పక్కకు తొలగించి ఎత్తు లేపి కంచె ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## మర్రిపూడి ఎంపీపీకి మాతృ యోగం

**విశాలాంధ్ర-మర్రిపూడి :** మరిపూడి మండలం ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తల్లి కోటమ్మ 86 సంవత్సరాలు ఆదివారం వైద్యశాలలో వైద్యం పొందుతూ మ ృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంపీపీ వాక వెంకటరెడ్డి మండల ప్రజలందరికీ కూడా సుపరిచితం కావడంతో ఆయన్ని వివిధ పార్టీల నాయకులు కలిసి కోటమ్మ మరణం పట్ల ఆయన్ని పరామర్శించారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. యధావిధిగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు మహానివేదన కార్యక్రమాలు ఎంతో వైభవ వేదంగా నిర్వహించారు. భజన కార్యక్రమం అనంతరం వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ వినియోగం జరిగింది.

## పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల :** మండల కేంద్రమైన దోర్నాల్లోని గ్రామ దేవత అయిన పోలేరమ్మ ఆలయ వద్ద దేవీ నవరాత్రుల భాగంగా అయిదవ రోజు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మునిస్వామి ఆధ్వర్యంలో చండీ యాగం నిర్వహించారు. దేవీ నవరాత్రుల భాగంగా స్థానిక పోలేరమ్మ గుడి వద్ద వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ చండీ హెూ మంలో భక్తులు పాల్గొని చండీయాగాడు తిలకించారు. అనంతరం స్వామివారికి కార్యకర్తలు సమర్పించారు. అలాగే బోట్ల మల్లికార్జున పురం వద్దా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయ పూజారి అశ్విని కుమార్ పూజలు నిర్వహించారు.

## రోమన్ ఐలాండ్ మేన్స్ షోరూమ్ ప్రారంభం

**విశాలాంధ్ర-పామూరు :** స్థానిక నెల్లూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రోమన్ ఐలాండ్ మెన్స్ షోరూం ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తనలో నిగూఢంగా దాగి ఉన్న నైపుణ్యమును బట్టి వివిధ రంగాల వైపు ద ృష్టి సారించి తనతో పాటు పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మెన్స్ షో రూమ్ లో వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా మన్నికైన దుస్తులను అందిస్తూ వ్యాపార అభివ ృద్ధిని పెంచుకోవాలని నిర్వాహకులు కు సూచించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటే శ్వర్లు, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, ప్రముఖ రియాక్టర్ ఆకుపాటి రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, దర్శి ఏడుకొండలు, నరసింహారావు,నరసింగ సాంబయ్య మీరుకట్టు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఐశ్వర్య ఎంపిక

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పేరం ఐశ్వర్య అండర్ 14 సంవత్సరాల విభాగంలో కే లో ఇండియా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కే పూర? చంద్రరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు కే రాముడు సోమవారం తెలిపారు. బాపట్ల జిల్లాలోని జే పంగులూరు మండల కేంద్రంలో జరిగిన అంతర్ జిల్లాల కే లో ఇండియా కోకో పోటీలలో ప్రకాశం జిల్లా లోని ముండ్లమూరు మండలంలోని పసుపు గల్లు గ్రామానికి చెందిన పేరం ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరచ డంతో జాతీయస్థాయిలో కే లో ఇండియా కోకో పోటీలకు ఎంపిక అవడం జరిగింది. ఈ సందరరేగా విద్యార్థిని పేరం ఐశ్వర్యను ప్రిన్సిపల్ కే పూర?చంద్రరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు కే రాముడు, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా ఈనెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు చెన్నై రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లో జరగబోయే పోటీలకు వెళ్ళింది. జాతీయస్థాయిలో ఎంపిక అవడంతో పసుపు గల్లులోని కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు ఐశ్వర్యకుఅభినందనలు తెలిపారు.

## ఆర్.కె మోటార్ షోరూమ్ సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

**విశాలాంధ్ర-పామూరు :** స్థానిక కందుకూరు రోడ్డులో స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఏ.ఆర్.కె మోటార్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన హీరో షోరూం ను ఈనెల 4వ తేదీన ప్రారంభించబడింది. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం స్థానిక టిడిపి నాయకులు తో సందర్శించారు. ప్యాషన్ ప్రో వెహికిల్" కొనుగోలు వ్యక్తికి ఎమ్మెల్యే నరసింహారెడ్డి చేతులు మీదుగా తాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల వినియోగదారులకు మంచి సర్వీస్ అందిస్తూ మన్ననలు పొంది వ్యాపార అభివ ృద్ధి ని పెంచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎస్ఐ టీ.కిషోర్ బాబు,షోరూం నిర్వాహకులు, సయ్యద్ అమీర్ బాబు,ఇరీ కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు తదితరులు హాజరయ్యారు.

## ఆసుపత్రిలో డాక్టర్లను నియమించాలి

**విశాలాంధ్ర-పెదకూర పాడు :** పెదకూర పాడులోని కమ్యూనిటీ ఆసుపత్రిలో ఎనస్తీ షియా, గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్లను వెంటనే నియమించాలని రైతు సంఘం కార్యదర్శి దర్శి శేషారావు, గ్రామస్తులు, రైతులతో కలిసి తహసిల్దార్ దానియేలుకు వినతిపత్రం సోమవారం ఇచ్చారు. దర్శి శేషారావు మాట్లాడుతూ పెదకూరపాడులో కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ 11 నెలల 20 రోజుల నుంచి డాక్టరు అందుబాటులో లేని పరిస్థితి ఉందని, 7 నెలల నుంచి జనరల్ సర్జన్ డాక్టర్ లేరన్నారు. నాలుగు నెలల నుంచి ఎనస్తీషియా డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉందని, దీంతో పెదకూరపాడు పరిసర గ్రామ ప్రజలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాళ్లూరు, అత్తలూరు, మందపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి రోగులను సర్జరీ కోసం సిఫార్సు చేసేవారని, సర్జన్ డాక్టర్ లేకపోవడంతో రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంద న్నారు.

ఈ నేపథ్యంలో డాక్టర్లను వెంటనే నియ మించాలని, కొత్త ఆసుపత్రి బిల్డింగులో వసతులు ఏర్పాటు చేసి వినియోగములోనికి తీసుకురా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.మస్తాన్‌రావు, పి.ఖాసింఖాన్, ఎం.నాగేశ్వరరావు, వి.నరేంద్ర, బి.శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-దాచేపల్లి:** నగర పంచాయతీ పరిధిలోని ఏలియం పేట కాలనీలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి ఓ దాత సోమవారం ఆర్థిక సాయం చేశారు. వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు, స్థానిక ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తగరం ఆనంద్ కుమార్ ఆ బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లాకు సోమవారం చేరుకున్నారు.బాపట్ల మండలం పాండురంగాపురంలోని గోల్డెన్ రిసార్ట్స్‌లో ఆయన బస చేశారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సోమ వారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.

## కన్యకాపరమేశ్వరిఅమ్మకు మంత్రి గొట్టిపాటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అద్దంకి : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ చెడును నాశనం చేసి గ్రహ పీడలు తొలగించే ఆ హిమవర్ధినిదేవి అనుగ్రహం,ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాల ని,రాష్ట్రంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వం రావు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నదిలో మునిగి గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం లభ్యమైంది. పోలీసుల కథనం మేరకు.. తెనాలికి చెందిన బొద్దపాటి నరేష్ (20) ఆది వారం కొల్లూరు మండలపరిధిలోని చిలుమూరులో కృష్ణా నదికి తన స్నేహితులతో కలసి వచ్చాడు. నదిలో దిగి ఆడుకుంటున్న సమయంలో బంతి కోసం వెళ్లి నీటి ప్రవాహంలో చిక్కుకొని గల్లంతయ్యాడు. గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం మండల పరిధిలోని గాజుల్లంక సమీపంలో నదిలోని చెట్టుకు పట్టుకొని ఉండటం గమనించిన మృతుడి బంధువులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవపంచనామ నిర్వహించారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు కొల్లూరు ఎస్ఐ జి. ఏడుకొండలు తెలిపారు.

## బీమా రంగంలో యాజమాన్యం నిర్ణయాలను విరమించుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : బీమా రంగంలో పాలసీదారులకు,ఏజెంట్లకు నష్టాన్ని చేకూరుస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లియాఫీ 1964 నాయకులు డిమాండ్ చేశారు.కనీస బీమా లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయలు చేయడం పట్ల చిన్న చిన్న కుటుంబాలు భీమా సౌకర్యాన్ని కోల్పోవడాన్ని నిరసిస్తూ సోమవారం అద్దంకి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ కృష్ణకు నాయకులు వినతిపత్రం అందజేశారు.లియాఫీ అద్దంకి బ్రాంచ్ అధ్యక్షులు వల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమా రంగంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.వారు తీసుకున్న నిర్ణయాల వల్ల సన్న,చిన్న కారు కుటుంబాలు బీమా సౌకర్యం కోల్పోవడంతో పాటు ఏజెంట్లకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.ఎల్ఐసి యాజమాన్యం వెంటనే స్పందించి వారు తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో లియాఫీ సెంట్రల్ కార్యదర్శి చుండూరి నరసింహారావు, మురళీ కృష్ణ, త్రిమూర్తులు, వీరాస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి శంకరన్

■ కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పేదల పక్షపాతిగా పనిచేసిన ఎస్.ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.ఎస్.ఆర్ శంకరన్ 14వ వర్ధంతి కార్యక్రమం సోమ వారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది.కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్.ఆర్ శంకరన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.నిజాయితీగా పనిచేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకున్న గొప్ప వ్యక్తి ఎస్.ఆర్ శంకరన్ అని కలెక్టర్ చెప్పారు.ఐటీడీఏ, సోషల్ సంక్షేమం రెసిడెన్షియల్ పాఠశాలల రూపకల్పన చేసిన మేధావిగా ఆయనను తెలిపారు.త్యాగ నిరతితో పని చేసిన శంకరన్‌కు అరుదైన గౌరవం దక్కిందన్నారు.ఆయన అడు గుజాడల్లో ప్రభుత్వ ఉద్యోగులు నడవాలని సూచించారు.పద్మభూషణ్ అవార్డును ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ సున్నితంగా తిరస్కరించి పేదల పక్షపాతినంటూ తన ఔన్నత్యాన్ని ఆయన చాటుకున్నారని వివరించారు.పేద ప్రజలకు పని చేయడం కొరకు పునరంకితం కావాలని ఆయన సూచించారు.బెటర్ ఫర్ బాపట్ల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తృత్వ పోటీలలో విజేతలైన ప్రీతిశ్రీ,కావ్యలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు.వరదల సమయంలో విశేషంగా సేవలందించిన కలెక్టర్ మురళి,జేసీ ప్రఖర్ జైన్‌లను సంస్థ ప్రతినిధులు సత్కరించి, జ్ఞాపి కలు అందజేశారు. ఆర్డీవో పి. గ్లోరియా,ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు,బెటర్ ఫర్ బాపట్ల సంస్థ సాయిబాబు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బల్లికురవ : ఆడపిల్లలకు 18 సంవత్సరాల వయసు నిండకుండా వివాహాలు జరిపిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కుసుమ కుమారి అన్నారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహాలు చేయటం వలన బాలికల శారీరకంగా అనేక ఇబ్బందులకి గురవి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంద న్నారు.గ్రామాలలో ఆడపిల్లల తల్లిదండ్రులకు బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే అన ర్థాలను వివరించాలన్నారు.తాసిల్దార్ రవికుమా ర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ మహిళా సంరక్షణ కార్యదర్శులు, వీఆర్వోలు,అంగన్వాడీ కార్యకర్తలు సమిష్టిగా పని చేసినప్పుడే బాల్య వివాహాలను నివారించవచ్చున్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశాలు నిర్వహించుకుని తగిన రికార్డ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాలిక కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని లేనిచో పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుధా,ఎంఈఓ వస్త్ర నాయక్,ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహర రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్, మండల మహిళా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించండి

- మున్సిపల్ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలో పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మున్సిపల్ అధికారులకు సూచించారు.అద్దంకి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పట్టణ వీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శుభ్రం చేయాలని తెలిపారు. పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో రోడ్ల మరమ్మత్తులు,వీధిలైట్లను అమర్చడం లాంటి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ప్రజలు, వ్యాపారుల నుంచి చెత్త పన్నును వసూలు చేసిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.ఎన్నికల్లో హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పన్నును రద్దు చేసిందని తెలిపారు.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొని వస్తే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే లేకుండా చేసినట్లు పేర్కొన్నారు.సమీక్ష అనంతరం మంత్రి గొట్టిపాటి ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానికంగా వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ ప్రజలు, వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండల సమావేశం

విశాలాంధ్ర - బల్లికురవ : మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలనరు.ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామాల్లోని సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : తిరుమలలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, నియోజకవర్గ పార్టీ నాయకులు సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం సుప్రభాత సేవలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఆయనతో పాటు జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్,టిడిపి నాయకులు కొల్లూరు శ్రీధర్, నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## దివ్యాంగురాలికి మంత్రి గొట్టిపాటి త్రీవీలర్ స్కూటర్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని సింగరకొండపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దాచేపల్లి మల్లీశ్వరికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన సొంత నిధులతో రూ. 1,40,000 విలువ గల త్రీవీలర్ స్కూటర్‌ను సోమవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయం దగ్గర అందజేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు నేనున్నాను అంటూ ఆపన్న హస్తం ఇస్తున్నారు.